తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
31 అక్టోబర్ 2025
సంపుటి 73
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

- కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ

☞ 2

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు ప్రత్యేక చర్యలు

- ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియామకం
- అధికారుల సెలవులను రద్దు
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశం
- ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు
- నివేదికలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు



తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 : తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో తీసుకున్న జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలు, తక్షణం చేపట్టాల్సిన కార్యాచరణ, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి అధికారులకు సూచనలిచ్చారు. అధికారుల సెలవులను రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని..

☞ 2

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం..!

- శుక్రవారం మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రమాణ స్వీకారం
- రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మంత్రి పదవి

తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 : కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ రేపు మధ్యాహ్నం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రభుత్వంలో గ్రేటర్ పరిధిలో ఆయన తొలి మంత్రి కాబోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏఐసీసీ నుంచి ఆమోదం రావడంతో, రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం 15 మంది ఉన్నారు. మరో ముగ్గురికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అజారుద్దీన్‌ను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కోదండరాంతో పాటు అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసినప్పటికీ, గవర్నర్ ఆమోదించవలసి ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది.





సుప్రీంకోర్టు తదుపరి

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

- ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- 2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ
- సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్
- దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్

తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 : సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా ....

మిగతా 2 లో..

## మంత్రులు జూబ్లీహిల్స్‌లో.. వరంగల్ నీళ్లలో..

- బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి

- వరంగల్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు
- నీట మునిగిన కాలనీల్లో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి పర్యటన
- మంత్రులు జూబ్లీహిల్స్‌లో ఊరేగుతున్నారంటూ విమర్శ
- అధికారుల నిర్లక్ష్యం వల్లే తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణ
- బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 : భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... "మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. సమ్మయ్య నగర్‌లో పశువులు, గేదెలు వరద ఉధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశుపక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ..

మిగతా 2 లో..

## నా చివరి కోరిక ఇదే

- ఆర్. కృష్ణయ్య



- బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నదే తన చివరి ఆకాంక్ష అన్న ఆర్. కృష్ణయ్య
- బీసీ బంద్ సందర్భంగా 350 మందిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణ
- తెలంగాణ నుంచే బీసీ ఉద్యమం ప్రారంభమైందని వెల్లడి

మిగతా 2 లో..

## హరీశ్ రావు ఇంటికి వెళ్లి పరామర్శించిన కవిత

- హరీశ్ తండ్రి మృతి పట్ల కుటుంబానికి సంతాపం
- అంత్యక్రియలకు గైర్హాజరు కావడంతో రేగిన ఊహాగానాలు
- గతంలో కాళేశ్వరంపై హరీశ్ ను టార్గెట్ చేసిన కవిత



2

## ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ యాదగిరి గుట్ట ఆలయ ఈఈ

- యాదగిరిగుట్ట ఆలయ ఈఈ వెంకట రామారావు అరెస్ట్
- రూ.1.90 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టివేత
- ఫుడ్ మెషీన్ల బిల్లుల కోసం కాంట్రాక్టర్ నుంచి డిమాండ్
- తెలంగాణ దేవాదాయ శాఖ ఇన్‌చార్జ్ ఎస్ఈగా కూడా బాధ్యతలు
- లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ఏసీబీ సూచన

2



# వరద ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి..
కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు అందించాలని చెప్పారు. నివేదికలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణలో పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు పరిస్థితులను వివరిస్తూ అవసరమైన సూచనలు చేయాలన్నారు. వరి కోతల కాలంలో తుపాను కారణంగా అనుకోని ఉపద్రవం రైతుల్లో తీవ్ర ఆవేదన మిగుల్చుతుందని, ఇలాంటి సందర్భాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని, పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఇంచార్జీ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయక చర్యలను ఎలాంటి లోటు లేకుండా, ఎక్కడా ప్రాణ నష్టం జరక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల



పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను మళ్లించాలని, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద పరిస్థితిపై స్థానికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

మొదటి పేజీ తరువాయి.. నియమించే సంప్రదాయం ప్రకారం, జస్టిస్ గవాయ్ తన తర్వాత జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించినట్టు కేంద్ర న్యాయ శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది.

జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగి, 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు.

## జస్టిస్ సూర్యకాంత్ నేపథ్యం

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయశా-స్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, మరుసటి ఏడాది చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆయన అతి పిన్న వయసులోనే 2000 జులై 7న హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు.

2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడి నుంచి 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ (%చీూూూూ%)లో సభ్యుడిగా సేవలందించిన ఆయన, ప్రస్తుతం సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

# ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ యాదగిరి గుట్ట ఆలయ ఈఈ

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 :
తెలంగాణలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఓ ఉన్నతాధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పనిచేస్తున్న వూడెపు వెంకట రామారావు, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 1,90,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఆయన తెలంగాణ దేవాదాయ శాఖ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే, యాదగిరిగుట్ట ఆలయంలో ఫుడ్ మెషీన్లను ఏర్పాటు చేసిన పనులకు సంబంధించి రూ. 11,50,445 బిల్లును ప్రాసెస్ చేసేందుకు, కాంట్రాక్టర్‌ను ఈఈ వెంకట రామారావు రూ. 1.90 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, వెంకట రామారావు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

తెలంగాణలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి జులై వరకు రాష్ట్రవ్యాప్తంగా 93 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో మొత్తం 145 మందిని అరెస్ట్ చేయడం గమనార్హం.

ఈ నేపథ్యంలో, ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ నంబర్ 9440446106, ఫేస్‌బుక్ (Telangana ACB), లేదా అధికారిక వెబ్‌సైట్ (acb.telangana.gov.in) ద్వారా సంప్రదించవచ్చని సూచించింది. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు భరోసా ఇచ్చారు.




# మద్యం తాగాడని చెప్పేందుకు బ్రీత్ ఎనలైజర్ ఒక్కటే ఆధారం కాదు.. - తెలంగాణ హైకోర్టు

తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 :
బ్రీత్ ఎనలైజర్ (శ్వాస పరీక్ష) పరీక్షలో మద్యం తాగినట్టు తేలినంత మాత్రాన దానిని తుది నిర్ధారణగా పరిగణించలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం ఈ ఒక్క పరీక్ష ఆధారంగా ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం చెల్లదని బుధవారం కీలక తీర్పు వెలువరించింది. బ్రీత్ టెస్ట్ ఫలితాలను నిర్ధారించేందుకు తప్పనిసరిగా రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించాలని తేల్చి చెప్పింది.

టీజీఎస్ఆర్టీసీ డ్రైవర్ ఎ. వెంకటి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ నమవరపు రాజేశ్వర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా మధిర డిపోలో పనిచేస్తున్న వెంకటి, మద్యం తాగి డిపో వద్ద నిరసనలో పాల్గొన్నారని ఆరోపిస్తూ టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అతడిని విధుల నుంచి తొలగించింది. అతడి చర్యల వల్ల ఆర్టీసీకి రూ. 18,532 నష్టం వాటిల్లిందని, సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆర్టీసీ వాదించింది.

విచారణలో, బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో వెంకటికి 329 ఎంజీ/100 ఎంఎల్ రీడింగ్ నమోదైందని, ఇది మద్యం తాగినట్టు చెప్పడానికి ప్రత్యక్ష, శాస్త్రీయ ఆధారమని ఆర్టీసీ తరఫు న్యాయవాది వాదించారు. అందుకే క్రమశిక్షణ చర్యలు సరైనవేనని సమర్థించుకున్నారు. అయితే, ఈ వాదనతో హైకోర్టు ఏకీభవించలేదు.

ఇలాంటి కేసులోనే 2015లో హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ రాజేశ్వర్ రావు ప్రస్తావించారు. రక్త, మూత్ర పరీక్షల వంటి నిర్ధారణ పరీక్షలు లేకుండా కేవలం బ్రీత్ ఎనలైజర్ నివేదిక ఆధారంగా మద్యం తాగినట్టు రుజువు చేయలేమని ఆయన స్పష్టం చేశారు. కేవలం శ్వాస పరీక్ష నివేదికను ఆధారం చేసుకుని పిటిషనర్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం నిలవదని కోర్టు పేర్కొంది. బ్రీత్ ఎనలైజర్ నివేదికలు కేవలం ప్రాథమిక ఆధారంగా మాత్రమే ఉపయోగపడతాయని, తదుపరి వైద్య పరీక్షలకు



మార్గం సుగమం చేస్తాయని స్పష్టం చేసింది.

# జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

## - కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 :
కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారు-ద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నా చివరి కోరిక ఇదే

## - ఆర్. కృష్ణయ్య

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 :
బీసీలకు రాజ్యాధికారం కల్పించడమే తన జీవితంలో చివరి కోరిక అని బీసీ సంఘాల నేత, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, ఈ ఉద్యమం తెలంగాణ నుంచే ప్రారంభమైందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిర్వహించిన 'బీసీ బంద్' సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 350 మందిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆర్. కృష్ణయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. బీసీల హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం సరికాదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా తన నాయకత్వంలో బీసీ జేఏసీని ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ లక్ష్యం నెరవేరేంత వరకు ఉద్యమాన్ని కొనసాగి-స్తామని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు.

# మంత్రులు జూబ్లీహిల్స్‌లో.. వరంగల్ నీళ్లలో

## - బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..
హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. "వరద సమయంలో మంత్రులు జిల్లాలకు ఇన్‌చార్జులుగా ఉండి ప్రజలకు అండగా నిలవాలి. కానీ, జూబ్లీహిల్స్‌లో డివిజన్లకు ఇన్‌చార్జులుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది" అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే వరద ముంపు ప్రాంతాల్లో ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హరీశ్ రావు ఇంటికి వెళ్లి పరామర్శించిన కవిత



మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, అక్టోబర్ 30 :
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి హరీశ్ రావును పరామర్శించారు. హరీశ్ రావు తండ్రి సత్యనారాయణరావు రెండు రోజుల క్రితం మరణించిన సంగతి తెలిసిందే. ఈరోజు హరీశ్ ఇంటికి వెళ్లిన కవిత, ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి, కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

అయితే, ఈ పరామర్శకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. సత్యనారాయణరావు అంత్యక్రియలకు కవిత హాజరుకాలేదు. దీంతో హరీశ్ తో ఆమెకు ఉన్న విభేదాల కారణంగానే రాలేదంటూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో, మూడు రోజుల తర్వాత కవిత స్వయంగా హరీశ్ ఇంటికి వెళ్లి పరామర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కవిత... హరీశ్ పై తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై హరీశ్ నేరుగా స్పందించకపోయినా, తన ప్రస్థానం తెరిచిన పుస్తకం అంటూ పరోక్షంగా సమాధానమిచ్చారు. ఆ వివాదం తర్వాత హరీశ్ ఇంటికి కవిత వెళ్లడం ఇదే మొదటిసారి.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ పర్యటన

**అలంకార్ సర్కిల్, కాపువాడ, కాకతీయ కాలనీలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు పాల ప్యాకెట్లు, త్రాగునీరు పంపిణీ చేసిన ఎంపీ డా. కడియం కావ్య**



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 30, తరంగాలు : వరద ప్రభావిత ప్రాంతాల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పర్యటించారు. గురువారం హనుమకొండ లోని అలంకార్ సర్కిల్, కాపువాడ, ప్రాంతాల్లో వరద ప్రభావాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్వయంగా పరిశీలించి, స్థానిక ప్రజలను పరామర్శించారు. ట్రాక్టర్ లో వెళ్లిన ఎంపీ నీటమునిగిన ప్రాంతాలను సందర్శించి, బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు పాల ప్యాకెట్లు, త్రాగునీరు పంపిణీ చేస్తూ తక్షణ సహాయం అందించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయక చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు కట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



సంగెం అక్టోబర్ 30 తరంగాలు : మోంథాతుఫాన్ ప్రభావంతో ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు సుమారు 15 గంటలు నిర్విరామంగా భారీ వర్షం సంగెం మండలంలో కురవడం జరిగింది '. భారీ వర్షం కారణంగా సంగెం చెరువు మత్తడి సుమారు మూడు ఫీట్లు పోస్తున్నది కానీ సంగెం ఊర చెరువు కట్టమీద తూము ఎదురుగా గోతి పడి కుంగినదిబీఈరోజు ఉదయం వెంటనే మండల అధికారులకు తాసిల్దార్ మరియు ఎంపీడీవో కు సమాచారం ఇచ్చిన వెంటనే ఇరిగేషన్ అధికారులు డి ఇ గణేష్ అమిత్ ఏ ఇ తో కలిసి వచ్చి పరిశీలించడం జరిగింది కుంగిన చెరువు కట్టను పరిశీలించి చెరువుకు ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదు అని చెప్పినాడు. వర్షాలు తగ్గిన తర్వాత తూము వద్ద ఎస్టిమేట్ చేసి పనులు చేస్తామని చెప్పడం జరిగింది అధికారులతో సంగెం గ్రామ నాయకులు కంద గట్ల నరహరి: మెట్టుపల్లి రమేష్: మునుకుంట్ల మోహన్ బీపులి సాంబయ్య:క నల్ల తీగల రవి "కోతి సాంబయ్యబీమెట్టుపల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## నియోజకవర్గం బిఆర్ఎస్వి సెక్రెటరీగా గోల్ నిరంజన్ రెడ్డి



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 30,(తరంగాలు) : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బి ఆర్ యస్ వి సెక్రటరీగా జఫర్గడ్ మండలం,ఉప్పుగల్లు గ్రామానికి చెందిన గోలి నిరంజన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నియమించడం జరిగింది.

## ఒక్క ఫోన్ కాల్ తో రైతు సమస్యను వెంటనే పరిష్కరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 30 తరంగాలు ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఎర్రకుంట చెరువు కట్ట తెగిపోయి నిరు బయటకు రావడం వల్ల కట్ట కింద వున్న పంట పొలాలు నిటమునిగిపోయి రైతులకు అపార నష్టం కలిగిస్తుందని స్థానిక నాయకుల ద్వారా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఒక్క ఫోన్ కాల్ తో రైతన్నల సమస్యను తక్షణమే స్పందించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే కల్వకుర్తి ఆర్డీవో. ఎమ్మార్వో. ఇరిగేషన్. అధికారులకు ,పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు స్పందించి తెగిపోయిన కట్టను జెసిబి సహాయంతో మరమత్తులు చేయడం జరిగింది.రైతులు మాట్లాడుతూ ఎర్రకుంట చెరువు కట్ట తెగిపోయి తమ పంట పొలాలు నీట మునిగి పంట నష్టం అవుతుండేనని ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం వెంటనే జెసిబి లతో ఎర్ర కుంట చెరువు కట్ట పని చేయించడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నాయకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది

## సహాయక చర్యలు ఏర్పాటు చేసి ఐకేపీ సెంటర్లను వెంటనే ప్రారంభించాలి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్...



సంగెం అక్టోబర్ 30 (తరంగాలు) : మొంథా తుపాన్ వల్ల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరంగల్, హనుమకొండ జంట నగరాలలో ప్రజలు, ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని వెంటనే అధికారులు సహాయక చర్యలు ఏర్పాట్లు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ అన్నారు. తుఫాను ప్రభావం మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శిథిలా వ్యవస్థ ఇండ్లలో ఉంటున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి వసతులు కల్పించాలని కోరారు. మూలిగే నక్కపై తాటిపండు పడే చందంగా, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడ బాగుపడలేదు అనే చందంగా రైతుల పరస్థి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించి తడిచి ముద్దయిన మొలకెత్తిన వరి ధాన్యం,మొక్క జొన్నను వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఉన్న శ్రద్ధ ప్రజలపై, రైతులపై లేదని జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

## మొంథా తుఫాన్..రైతులకు తీవ్ర దెబ్బ..

- **నష్టపోయిన రైతులను తక్షణ ప్రభుత్వం ఆదుకోవాలి**
- **మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 30, తరంగాలు తుఫాను ప్రభావంతో చేతికి అందిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలి మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపథ్యంలో ఈ తుపాను కారణంగా నియోజకవర్గంలో అనేకచోట్ల వరిచేను నీలమట్టం కావడం రైతులు పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల నాయకులతో కలిసి కేసముద్రం మండలం ధనసరి గ్రామంలో నీలమట్టమైన వరి పంటను ఆయన పరిశీలించారు. తక్షణమే సంబంధిత అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధిత రైతులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బిర్రు వెంకన్న ,వెంకన్న నాయక్, మంద సాయి బాబా, వంగాల అశోక్, బానోత్ శ్రీను నాయక్, బందారు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు పంట క్షేత్రాలను సందర్శన



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 30, తరంగాలు మొంథా తుఫాన్ కారణంగా అధిక వర్షాలతో చెరువు మతళ్ళు పొంగి నేల కొరిగి వరి పంట క్షేత్రాలను కేసముద్రం, ధన్నసరి, ఇతర గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి, వెంకన్న మరియువ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పంట క్షేత్రాలను సందర్శించి,రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతకు వచ్చిన వరి పంట ఎక్కడైనా నేలకొరిగిన, నీళ్లలో అడ్డం పడి ఉన్న, రైతులు ఐదు ఆరు వరి దుబ్బులకు కలిపి పైకి లేపి, వరి కోనలకు జుట్లను కట్టినట్లయితే, వరి పంటనుకాపాడుకోవచ్చని , గింజలు మొలకరాకుండాఉంటుందని,అదేవిధంగా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పై పాటుగా పిచికారి చేసినట్లయితే కోతకు వచ్చి అడ్డం పడిన వరి పంటలో మొలక రాకుండా, గింజ రంగు మారకుండా ఉంటుందన్నారు. తుఫాను నుంచి వరి, పత్తి మొక్కజొన్న, మిరప పంటలను కాపాడుకునే విషయంలో రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించాలి

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని చట్టబద్ధం చేసి అమలు చేయాలి



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 30, (తరంగాలు) : తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలను, పత్తి పంటలను జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య,మండల అధ్యక్షులు రాయపురం బిక్షపతితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిశీలించి అధికారులతో చర్చించారు. తరువాత ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట చేతికి వచ్చే సమయాన అకాల వర్షాలు, మెంతా తుఫాను వలన తీవ్ర నష్టం జరిగింది. వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు పెద్ద ఎత్తున నేలకూలిపోయాయి. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రైతులను ఆదుకోవడం అత్యవసరం అన్నారు. రాపర్తి సోమయ్య ప్రధానంగా పేర్కొన్నారు.ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తిని తేమ శాతం పేరుతో తిరస్కరించకుండా, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రూపాయలు 10,075 అదనపు మద్దతు ధరతో కొనుగోలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరికీ 500 బోనస్, పత్తికి 475 బోనస్ వెంటనే చెల్లించాలి.పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేసి వరికి ఎకరాకు 40,000, పత్తికి ఎకరాకు 60,000 నష్టపరిహారం చెల్లించాలి.అతను ప్రభుత్వాలను ఉద్దేశించి అన్నారు. రైతును రాజు చేస్తున్నామని చెప్పడం సులభం, కానీ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతును కాపాడడం నిజమైన ప్రభుత్వ ధర్మం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే నిధులు కేటాయించి నష్టపరిహారం అందించకపోతే, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం," అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులుయస్ కే మయుక్ మద్ది సాంబయ్య ఓరుగంటి వెంకటయ్య ఇల్లందుల ఎల్లయ్య శేశపోయిన ఎల్లయ్య కోట ఇర్ల లక్ష్మమ్మ ఓరుగంటి కార్తీక్ శేష యాదగిరి ఇల్లందుల కొమరయ్య పెంట మల్లయ్య మునిగాల యాదయ్య ఇల్లందుల కుమార్ దారుల తిరుపతి ఇల్లందుల గట్టుమల్లు పెద్దపల్లి రమేష్ చానబోయిన రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిర్ర యాకాంతం గౌడ్ కి చిరు సన్మానం

### మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరుపున సన్మానం



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 30, తరంగాలు : ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకంతం గౌడ్ కు మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరుపున సన్మానం మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కేసముద్రం లోని వివేకవర్ధిని విద్యా సంస్థల అధిపతి చిర్ర యాకాంతం గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించింది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయనను గురువారం మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సత్కరించింది. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ ఎల్లవేళల మాకు మా యూనియన్ కి మా ఉపాధ్యాయులకు అండగా ఉండాలని వారి సమస్యలను మీ సమస్యలుగా భావించి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్, ప్రధాన కార్యదర్శి చేపూరి రవి, ఉపాధ్యక్షులు సొల్లేటి వెంకన్న మరియు బోధు ప్రవీణ్, కోశాధికారి మాశెట్టి రాంబాబు,ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు వినోద్ రఘు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్

❖ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సెంటర్ ఇంఛార్జీకి షోకాజు నోటీసు జారీ

నల్గొండ ఆర్సీ, అక్టోబర్ 30, తరంగాలు : తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించినం దుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .తుఫాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం, టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది. సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఈ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను కేంద్రం ఇంచార్జ్ కి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ధాన్యంకొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, దీనివల్ల ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడతారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాల కు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించా లని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# నవంబర్ 8న కల్వల లో అమరవీరుల స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

❖ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శివారపు శ్రీధర్ పిలుపు




కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్.30, తరంగాలు : నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం బొమ్మగాని వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నవంబర్ 8న కల్వల నిర్వహించే కామ్రేడ్ ఏదునూరి వెంకన్న, కుమార్, సుజాత,చిదిరాల రామస్వామిల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాయుధ ప్రతిఘటన పోరాటమే సరైన మార్గం అని నమ్మి అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో భాగస్వాములై ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సామాన్య పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలను చేసి విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 8న కల్వల గ్రామంలో ఏదునూరి వెంకన్న స్తూపం వద్ద నిర్వహిస్తున్న సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. 9వ తేదీన ధన్నసరిలో కామ్రేడ్ బొమ్మనయిన అనసూయ, జక్కుల కొమురయ్య, కటకం సత్యనారాయణ ఉప్పరపల్లిలో, ఆవుల మల్లయ్య, అర్పణ పల్లిలో ఎలా రామన్న, ఇనుగుర్తిలో వల్లాల వెంకన్న సంస్మరణ సభల వారోత్సవాల సందర్భంగా జండా ఆవిష్కరణలు ఉంటాయి అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కొట్టం అంజయ్య, సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, అన్నారపు హనుమంతు, బొమ్మగాని వెంకన్న, పిన్నోజు చంద్రమౌళి, రామడుగు శ్యామల, మునుగంటి సుధాకర్, జల్లె సైదులు, హమాలి యూనియన్ నాయకులు ఆంగోత్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ,పశు,ఆస్తి నష్టం జరగకుండా చూడాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు, అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





నల్గొండ ఆర్సీ, అక్టోబర్ 30, తరంగాలు : మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి .రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైన చోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. 24 గంటలు ఎప్పటిక ప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి .జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి.ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబా టులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఎంపీ వద్దిరాజు యూసఫ్ గూడ డివిజన్ ప్రగతినగర్ లో విస్తృత ప్రచారం



జూబ్లీహిల్స్, అక్టోబర్ 30, తరంగాలు : పార్టీ అభ్యర్థి సునీత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూసఫ్ గూడ డివిజన్ లో విస్తృత ప్రచారం చేశారు. ప్రగతినగర్ లోని సాయిరాం మనోహర్ అపార్టుమెంటులో గురువారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ప్రతి అంతస్తు ఎక్కి"డోర్ టూ డోర్"వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది, ఎంపీ రవిచంద్ర ను అపార్టుమెంట్ వాసులు శాలువాలతో సత్కరించారు.ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పవన్ రెడ్డిలతో పాటు వివిధ పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ మిగిల్చిన ఇసుక మేటలు

- పెనుగొండలో నీట మునిగిన పంట పొలాలు
- సుమారు 400ఎకరాల మేర నీట మునిగిన వరి
- లబోదిబో మంటున్న రైతన్నలు
- రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు..





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.30, తరంగాలు: మానుకోట జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో మొంథా తుఫాను ప్రభావానికి వరి పొలాలు పంట చేనులు నీట మునిగాయి.సుమారు 400 ఎకరాల మేర వరి పొలం నీటమునిగింది. దీంతో రైతన్నలు బోరున విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైంది.చేసిన కష్టం పెట్టిన పెట్టుబడి అంతా గంగాపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుకోని తుఫానుతో తమ బ్రతుకులుఆగమ్యగోచరంగా మారాయని లబోదిబోమంటున్నారు.

# సైకిల్ ర్యాలీనీ ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్గొండ ఆర్సి, అక్టోబర్ 30, తరంగాలు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుండి జిల్లా ఎస్పీ సైకిల్ ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొని రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది,పట్టణ యువకులు, విద్యార్థులతో కలిసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ప్లాగ్ డే నిర్వహిస్తున్నామనీ, వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు.దీనిలో భాగంగా పట్టణ కేంద్రంలో పోలీస్ అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మ శాంతి కలగాలని అన్నారు. జిల్లా పోలీస్ ప్రజా రక్షణే ధ్యేయంగా రాత్రనక, పగలనక అనుక్షణం శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, మహా లక్ష్మయ్య శ్రీను నాయక్ ఆర్ ఐ లు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, శంకర్, గోపాల్ రావు, వీరబాబు, శ్రావణి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

- తెలంగాణ గేట్వే ఆఫ్ శిక్షణ ఉపాధి, ద్వారా ఉపాధి అవకాశలు పొందాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30, తరంగాలు : ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్, గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (16) మందికి రూపాయలు 52.50 లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 03 మందికి 8.00 రూపాయలు. లక్షలు, మొత్తం 60.50 - లక్షల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (19) మంది ఎస్సి, ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (39) యూనిట్లుకి, 72.00. కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదుచేయించాలని, యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు. తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరామ్ నాయక్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, విద్యుత్ ఏడిఏ సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ప్రచారంలో వన్నాల వెంకట రమణ

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ





జూబ్లీహిల్స్, అక్టోబర్ 30, తరంగాలు : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 60 సెంటర్లలో సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు అన్నిచోట్ల ఒకేసారి పాద యాత్ర మరియు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రి నగర్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి అమూల్యమైన ఓటు వేసి మెజారిటీతో గెలిపించా లని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరధం పడుతున్నారు. ప్రచారానికి ప్రజల స్పందన చూస్తుంటే, జూబ్లీహిల్స్ తో పాటు భవిష్యత్తులో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కూడా బీజేపీ సర్కార్ రానున్నది అని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ముగ్గురు అభ్యర్థులలో ఒకరు బి.అర్.ఎస్ అభ్యర్థి సానుభూతి తో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ (మునుపటి ఎం ఐ ఎం అభ్యర్థి) ఎం.ఐ.ఎం పార్టీ మద్ధతు తో చీకటి ఒప్పందం చేసుకొని గెలవాలని చూస్తున్న విషయం ప్రజలందరికి తెలిసినదే. అసలు పోటీ చేసేది కాంగ్రేస్ పార్టీ అభ్యర్థా లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థా అని ప్రజలే అడుగు తున్నారు. ఇద్దరి అభ్యర్థిలతో పోల్చుకుంటే బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి వివాద రహితుడు మరియు మెరుగైన అభ్యర్థి అని ప్రజలు గ్రహించారని జూబ్లీహిల్స్ లో బిజెపి జిల్లా ఎగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో నిజామాబాద్ శాసనసభ్యులు దాన్ పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్ రావు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు - వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద









వరంగల్ ప్రతినిధి, 30 అక్టోబర్, తరంగాలు : వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ ఎన్ నగర్ లో ఎస్డిఆర్ ఎఫ్ బృందాలు బోటు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని,బిఆర్ నగర్ లో ప్రజలకు ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. నగర పరిధి లోని 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయి లో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, ఎన్టీఆర్ నగర్ సంతోష్ మాత కాలనీ ప్రాంతాల్లో వరద ఉధృతి కొనసాగుతున్నందున 12 మోరీ ప్రాంతం నుండి డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందజేయడం జరిగిందని, వరద ప్రవాహం తగ్గిన అనంతరం బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎస్ ఆర్ నగర్ లో మృతి చెందిన వృద్ధుని కుటుంబ సభ్యులను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పరామర్శించారు. హన్మకొండ సెషన్స్ జడ్జి నిర్మలా గీతాంబా తో కలసి బాధితుల కోసం తయారు చేసిన ఆహార పొట్లాలను జడ్జి, సిపి, కలెక్టర్ లు సంయుక్తం గా అందజేశారు.ఈ కార్యక్రమా ల్లో కార్పొరేటర్లు పల్లం పద్మ, తూర్పాటి సులోచన సారయ్య, గాంధే కల్పన నవీన్, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

# అధైర్య పడొద్దు

- మంత్రి కొండా సురేఖ

- వరద ముంపు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించిన మంత్రి
- డ్రోన్ ద్వారా ఆహార పంపిణీ పరిశీలన
- జిల్లాలో నాలుగు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందన్న కలెక్టర్





వరంగల్ ప్రతినిధి, 30 అక్టోబర్, తరంగాలు : వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని అధైర్య పడవద్దని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.మేంథా తుఫాను ప్రభావం తో కురిసిన భారీ వర్షానికి జల మయమైన ఎన్ఎన్ నగర్, బిఆర్ నగర్ ప్రాంతాల్లో మంత్రి లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తో కలిసి క్షేత్ర వరద ప్రాంతాలను సందర్శించి, బాధితులకు దైర్యం కలిగించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా భారీ వర్షాలు కురిసాయని, వృద్ధులు ఆపరేషన్ మొదటి అంతస్తులో సుమారు 400 మంది వరకు ఉన్నారని, ఎస్ డి ఆర్ ఎఫ్, డి ఆర్ ఎఫ్ ల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 5 సం.ల నుండి ముంపు పరిస్థితి తలెత్తుతున్నదని, నగర పరిధి లో లోతట్టు ప్రాంతాలు ఉండడం, కొన్ని ప్రాంతాలు కబ్జాకు గురి అవ్వడం, సరైన వెడల్పుతో నాలాలు ఉండకపోవడం ఇందుకు కారణమని ఇకముందు ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాల వల్ల ప్రజలు



ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, వారి ఆదేశం మేరకు ముందుకు వెళతామని మంత్రి తెలిపారు.వరద ప్రభావం దృష్ట్యా గత రాత్రి నుండి జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి మన వద్ద అందుబాటు లో ఉన్న డి ఆర్ ఎఫ్ బృందాలకు తోడు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను కూడా పిలిపించడం జరిగిందని ఆయా డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు కూడా రాత్రి నుండి వారి డివిజన్ లలో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని కాలనీ లలోని వరద ప్రాంతాల్లో చిక్కున్న వారిని పడవల సహాయం తో సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆవాసం అందిస్తున్నామని అన్నారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని వరద వల్ల నిరాశ్రయులైన వారికి తాత్కాలికం గా వరంగల్ ప్రాంతం లో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 700 మందిని తరలించినట్లు, వరద నీటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేని వారికి డ్రోన్ ల ద్వారా ఆహారం అందింస్తున్నట్లు తెలిపారు. ప్రతి సారి వరద ప్రభావానికి గురయ్యే ప్రాంతాల వాసులకు ఇందిరమ్మ ఇళ్లను అందించి ఆ ప్రాంతాలను ఖాళీ చేయించేలా చూస్తామని, ప్రస్తుత పరిస్థితి నేపథ్యం లో రెండు రోజులు సెలవులు ప్రకటించామని, ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ముఖ్యమంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఉందని వరంగల్



లో వరద పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు పౌష్టికాహారం మంచినీటితో పాటు దుప్పట్లను కూడా అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధికి లో సగటున 25 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని పర్వతగిరి కల్లెడ ప్రాంతాలలో 37 సెం.మీ వర్షపాతం నమోదైందని నెక్కొండలో 33 సెం.మీ వర్షం కురిసిందని పర్వతగిరి, నెక్కొండ,వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో అత్యధికం గా వర్షం కురిసిందని, పర్వత గిరి లో కొన్ని చెరువుకు లకు గండ్లు పడ్డాయని విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడ్డాయని, ఎన్ పి డి సి ఎల్ నుండి సిఎండి పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాయపర్తి మండలం లో కట్ట తెగడం వల్ల సుమారు 50 ఇండ్లు ప్రభావితం అయ్యాయని, పంట పొలాల్లోకి నీరు చేరడం జరిగిందని వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.వర్షం నిలిచిపోయినప్పటికి నగరం లో కొన్ని కాలనీ లు ఇంకా నీటి లోనే ఉన్నాయని ముంపు ను అరికట్టగలిగితే రాబోయే 12 నుండి 16 గం.లలో నీరు పూర్తి గా వెళ్ళిపోయే అవకాశం ఉంటుందని ఎస్ ఆర్ నగర్ లో వృద్ధుడు ఒంటరి గా నివసిస్తున్న వృద్ధుడు వృద్ధాప్య కారణం తో మృతి చెందినట్లు తెలిసిందని, సమగ్ర సమాచారం అందాల్సి ఉందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సంబంధిత శాఖల అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

- ❖ ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు
- ❖ తహసీల్దార్ నంగునూరి రమేష్



ఖానాపురం,అక్టోబర్ 30, తరంగాలు : పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఖానాపురం మండలం తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో గొల్లగూడెం తండా, బోటిమిది తండా పంచాయితీ పరిధిలో గొల్లగూడెం తండా నందు పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ హాజరై మాట్లాడుతూ.. చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఈ గిరిజన ప్రజలు దూరమవుతున్నారని, భారత రాజ్యాంగం నందు మీకొరకు పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయిం చిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిది లో మీకు న్యాయం చేయగలనని చెప్పారు. సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియ జేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నందు పొందుపరిచిన ఫలాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్క పేద విద్యార్థి అభివృద్ధి చెందా లని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెన్నమల్ల స్వామి, జిపిఓ వెంకటే శ్వర్లు, ఏ ఈ ఓ అంకుష్ వలి, ఏ ఎన్ ఎం వినోద,ఆశ వర్కర్ మచ్చ సునీత,మాజీ సర్పంచ్ గుగులోతు తరమ్మా, ఖానాపురం మండల లంబాడి జేఏసీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,గుగులోతు లింబా,గుగులోతు హాచ్యా,తేజవత్ లవన్,గుగులోతు రాజు,బానోతు యకమ్మ,మూడు అజిత్ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసులు దేశానికి రక్షణ కవచం

- ❖ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసులను ఎన్నటికీ మరువం



తరంగాలు / ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 : పోలీసులు దేశానికి రక్షణ కవచమని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసుల ను ఎన్నటికీ మరువలేమని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఇబ్రహీంపట్నంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సంధర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీర వారోత్సవాలు జరుపుతారని, అందులో భాగంగా అమరులైన పోలీసులకు స్మరించుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్ లో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం శిబిరంలో పలు కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, యువకులు, పోలీస్ సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. పోలీస్ శాఖ సామాన్యులకు సైతం రక్షణ కవచం లాంటిదని, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వారి కుటుంబాలను రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో తమ పోలీసులు కలిసి కుటుంబ స్థితిగతులు తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబాలకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పలు పార్టీ కార్యకర్తలు నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# హనుమకొండ మళ్లీ మునిగిపోయింది




- రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం...!
- రూ.100 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ వృథా
- వినయ్ భాస్కర్, కేటీఆర్ ల మోసం బహిర్గతం..!
- మళ్లీ అదే కాలనీలు మునిగాయి
- సీఎం, మేయర్, అధికారుల నిర్లక్ష్యం స్పష్టమైంది..!
- ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇక రోడ్లపై నీరు కనిపించదు అని చెప్పిన వీడియో
- ప్రజల చేతా సోషల్ మీడియాలో ట్రోలింగ్ అవుతోంది
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ... కేవలం ఓట్ల కోసమే తప్పుడు హామీలు ఇస్తున్నాయి
- హనుమకొండ - వరంగల్ అభివృద్ధికి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే
- హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 30, తరంగాలు : హనుమకొండ మళ్లీ మునిగిపోయిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి నగర్, సప్తగిరి కాలనీ, టీజీఎన్ఓ కాలనీ, సమ్మయ్య నగర్, హంటర్ రోడ్, హనుమకొండ చౌరస్తా, అలంకార్ జంక్షన్ తదితర 100కు పైగా కాలనీలు వరద నీటిలో మునిగిపోయాయి. ప్రజలు భవనాల పై అంతస్తుల్లో, టెర్రస్‌లపై సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. నీరు ఇళ్ల మొదటి అంతస్తు వరకు చేరింది. అమరావతి నగర్‌లో రూ.100 కోట్లు ఖర్చుతో చేసిన అండర్ డ్రెయిన్ టన్నెల్ పనికిరాలేదు, ఇది పూర్తిగా వృధా అయింది. ఈ ప్రాజెక్ట్ కేవలం అప్పటి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మరియు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే చేయబడిందని విమర్శించారు. కేటీఆర్ స్వయంగా హామీ ఇచ్చి "హనుమకొండలో ఇక వరదలు రావు" అన్నారు, కానీ ఆ హామీ కూడా వృథా అయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ కేవలం ఓట్లు కోసమే తప్పుడు హామీలు ఇస్తున్నాయని ఆయన అన్నారు. హనుమకొండలో నిజమైన అభివృద్ధి సాధ్యమయ్యేది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అమృత్ పథకం ద్వారానే అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇక రోడ్లపై నీరు కనిపించదు అని చెప్పిన వీడియో ఇప్పుడు ప్రజల చేతా సోషల్ మీడియాలో ట్రోలింగ్ అవుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు అధికారంలో ఉన్నా, హనుమకొండ %-% వరంగల్ అభివృద్ధి దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదని, కేవలం హైదరాబాద్ మీదే దృష్టి పెట్టారని అన్నారు. ఆయన నేడు వరంగల్‌కి వస్తున్న నేపథ్యంలో, ప్రజలకు ఏం ఇవ్వబోతున్నారు? కనీసం హనుమకొండ పునరుద్ధరణకు ఏదైనా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. మేయర్, మున్సిపల్ అధికారులు స్టడీ టూర్లకు వెళ్ళి ప్రజల డబ్బు వృధా చేస్తున్నారు, కానీ ఫలితం ఏమాత్రం లేదని అన్నారు. ప్రజలు చిన్నపిల్లలకు పాలు దొరకక, ఆహారం లేక ఇళ్ల పైకప్పులపై బతుకుతెరచుకుని ఉన్నారు. ప్రతిసారి ఇదే ప్రాంతాలు వరదలో మునుగుతున్నా, ప్రభుత్వానికి ముందస్తు చర్యల ఆలోచనే లేదని మండిపడ్డారు. కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లు కూడా పనిచేయడం లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇద్దరూ ప్రజలను మోసం చేశారని అన్నారు. హనుమకొండ%-%వరంగల్ అభివృద్ధికి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం, ప్రజలకు నిజమైన ఆశ బీజేపీ ప్రభుత్వమే అని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకుడు నాను నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు , జిల్లా కార్యదర్శి కుతురు రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొర్రె ఓం ప్రకాష్ , మాజీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చ.రాజి రెడ్డి , అరణ్య రెడ్డి, విభాగ అధ్యక్షులు అదేపు రాజు , రేవంత్, జితేందర్, మూల రాము గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తరంగాలు / సూర్యాపేట, అక్టోబర్ 30 : మొంధా తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ మొంధా తుఫాన్ వల్ల జిల్లాలో అధిక వర్షాలు కురుస్తాయని అధికారులను, రైతులను అప్రమత్తం చేయడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ఎక్కువగా ధాన్యం తడవలేదని అన్నారు. అడుగు భాగాన గాని, చివరి అంచుల్లో గాని తడిస్తే వెంటనే మిల్లులకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని ఇంచార్జిగా నియమించాలని, అవసరం ఉన్న చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాల్ లో నిలువ చేసుకోవాలని, ప్రతి రోజు సాయంత్రం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై నివేదిక తప్పని సరిగా సమర్పించాలని ఆదేశించారు. తడిసిన ధాన్యం పై అలాగే ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిన వెంటనే తమకు తెలియజేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో 24 గంటల పాటు 6281492368 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనదని, ఎవరికైనా ధాన్యం కొనుగోలు, వర్షం వల్ల ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మీ ప్రాంతంలోని పంట నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రూపొందించాలని, వరి పంట కోతకు రాని పొలాలను పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులు మీ పరిధిలో ఉన్న బ్రాయిలర్ మిల్లులను సందర్శించి తడిచిన ధాన్యాన్ని బ్రాయిలర్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు పర్యటించి ఎక్కడైనా రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు డ్యామేజ్ అయితే రవాణా సౌకర్యానికి భంగం కలగకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు సరఫరాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కువ వర్షపాతం నమోదైనా చోట సీజనల్ వ్యాధులు, నీటి సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం వుంది కాబట్టి అక్కడ



పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వచ్చే 21 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ వారు పంచాయతీరాజ్ శాఖ వారిని సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 80 శాతం చెరువులు పూర్తిగా నిండి ఉన్నాయని, మిగిలినవి 75 % వరకు నిండి ఉన్నాయి కాబట్టి ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, చెరువు కింద ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలన్నారు. మూసి, బికేరువాగు, పాలేరువాగు నిండుగా ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్,పోలీస్,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి కే నర్సింహ మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతాల్లో ఎవరు ప్రాణాలకు ముప్పు కలవకుండా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని లోతటు ప్రాంతాల్లో, కాలువలు, బ్రిడ్జిలు వద్ద పై నుండి నీరు ప్రహహిస్తే రాకపోకలను ఆపేసి మరమ్మత్తులు చేపించిన తర్వాత రవాణాకు అవకాశం కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ, గ్రామపాలనాధికారి అలాగే సీసీలలో ఒక్కరిని ప్రతి కొనుగోలు కేంద్రానికి ఇన్చార్జిగా నియమించి వారిని ఆ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి,ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, పంచాయతీ రాజ్ ఈఈ లు వెంకటయ్య, మాధవి, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ,డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం రాము, డి సి ఓ పద్మ, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి , డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, సిపిఓ కిషన్, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అలా చెప్పుకోవడం నాకు ఇష్టం ఉండదు : రవితేజ



రవితేజ కథానాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో 'మాస్ జాతర' సినిమా రూపొందింది. శ్రీలీల కథానాయికగా నటించిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా టీమ్ ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. తాజా ఇంటర్వ్యూలో భాను భోగవరపు మాట్లాడుతూ, "నేను రవితేజ గారి అభిమానిని. అయన సినిమాలలో నాకు 'వెంకీ' అంటే చాలా ఇష్టం. ఆయనతోనే నా ఫస్టు మూవీ ఉంటుందని నేను అసలు ఊహించలేదు" అని చెప్పారు. ఈ సినిమాకి 'మాస్ జాతర' అనే టైటిల్ పెట్టింది రవితేజ గారే. ఇది సాలీడ్ టైటిల్ కావడంతో, అందుకు తగినట్టుగా సీన్స్ ను డిజైన్ చేసుకోవడం జరిగింది. ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. ఇక హైపర్ ఆది మాట్లాడుతూ .. 'ధమాకా' తరువాత నుంచి రవితేజ గారి సినిమాలలో వరుసగా చేస్తూ వెళుతున్నాను. ఈ సినిమాలు రవితేజగారితో కలిసి నేను చేసే కామెడీ ఆడియన్స్ కి నచ్చుతుంది" అని అన్నారు. ఇక రవితేజ మాట్లాడుతూ .. " వేరే ఏ విషయం గురించి మాట్లాడమని చెప్పినా మాట్లాడతాను. కానీ నా గురించి .. నా సినిమాను గురించి మాట్లాడటం నాకు ఇష్టం ఉండదు. ఇలా వచ్చేస్తున్నాయ్ .. అలా వచ్చేస్తున్నాయ్ .. బాగా వచ్చేస్తున్నాయ్ అన్ని నేను చెప్పలేను. భాను డైరెక్షన్ .. అతని రైటింగ్ ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుందనేది మాత్రం నిజం. ఒకటి మాత్రం చెప్పగలను .. మనకి మరో కమర్షియల్ డైరెక్టర్ వస్తున్నాడు" అని అన్నారు.

# హీరోల దూకుడు ఇలా తగ్గిందేటబ్బా!

- ఏడాదికి 3 సినిమాలు చేస్తూ వెళ్లే హీరోలు
- ఒక సినిమాకి పరిమితమవుతున్న నాని
- 2023 తరువాత కనిపించని అఖిల్ - నిఖిల్
- ఎక్కువ గ్యాప్ తీసుకున్న నాగశౌర్య
- వెనకబడిపోతున్న ఇతర హీరోలు



ఒకప్పుడు సినిమాల నిర్మాణం చకచకా సాగిపోయేది. ఏడాదికి 10 .. 12 సినిమాలు చేసిన హీరోలు ఉన్నారు. ఆ తరువాత కాలంలో ఏడాదికి నాలుగైదు సినిమాలు లైన్లో పెట్టడం మొదలైంది. ఈ మధ్య కాలంలో ఈ జోరు మరింత తగ్గడం కనిపిస్తుంది. సీనియర్ స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమా చేస్తే చాలు అనుకునే పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో రవితేజ .. నాని వంటి హీరోలు ఏడాదికి మూడు సినిమాలు అందిస్తూ వచ్చారు. ఇక నాని తరువాత లైన్లో ఉన్న హీరోలు కూడా ఏడాదికి రెండు .. మూడు సినిమాలు చేస్తూ తమ స్పీడ్ చూపించారు. రెండు .. మూడేళ్లుగా చూసుకుంటే నాని - శర్వానంద్ స్థాయి హీరోలు సహా, యంగ్ హీరోలు సైతం తమ సినిమాల సంఖ్యను తగ్గించుకోవడం కనిపిస్తుంది. గడిచిన రెండేళ్లలో నాని ఏడాదికి ఒక సినిమా మాత్రమే చేశాడు. ఇక శర్వానంద్ 'మనమే' తరువాత మళ్లీ తెరపై కనిపించలేదు. ఇక నిఖిల్ విషయానికి వస్తే, 'స్పై' తరువాత తన సందడి కూడా తగ్గుతూ వచ్చింది. 'స్వయంభూ'ను లైన్లో పెట్టే పనిలో ఆయన సతమతమవుతున్నాడు. హ్యాండ్సమ్ హీరో అంటే ఇలా ఉండాలి అనిపించే నాగశౌర్య కూడా 'రంగబలి' తరువాత చాలా గ్యాప్ తీసుకున్నాడు. 'బ్యాడ్ బాయ్ కార్తీక్'ను బరిలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నాడు. సుధీర్ బాబు కూడా చాలా గ్యాప్ తరువాతే 'జటాధర'ను థియేటర్లకు తీసుకొస్తున్నాడు. 'లెనిన్'తో అఖిల్ లేట్ చేస్తూనే ఉండగా, 'భజే వాయువేగం' తరువాత కార్తికేయ హడావిడి కూడా కనిపించడం లేదు. ఏడాదికి మూడేసి సినిమాలు చేయవలసిన హీరోలు ఇలా ఒక సినిమాతో థియేటర్స్ కి రావడానికి ఇబ్బందులు పడుతుండటం ఆలోచించవలసిన విషయమే.

# ఇటు 'కాంత' .. అటు 'ఆంధ్రా కింగ్ తాలూకా'






ఈ మధ్య కాలంలో తెలుగు తెరకి పరిచయమైన అందమైన కథానాయికల జాబితాలో భాగ్యశ్రీ బోర్సే ముందు వరుసలో కనిపిస్తుంది. పాలరాతి శిల్పానికి అప్పుడే ప్రాణం పోసినట్టుగా .. దేవలోకం నుంచి అప్పుడే దిగివచ్చినట్టుగా కనిపించే భాగ్యశ్రీకి, తొలి సినిమా నుంచే అభిమానుల సంఖ్య పెరగడం మొదలైంది. కలువల్లా విచ్చుకున్న కళ్లతోనే కబుర్లు చెప్పే భాగ్యశ్రీకి భారీ స్థాయిలో ఫాలోయింగ్ పెరుగుతూ వెలుతోంది. దాంతో అవకాశాలు కూడా ఆమెను వెతుక్కుంటూ వస్తూనే ఉన్నాయి. భాగ్యశ్రీ గొప్ప అందగత్తె అనడంలో ఎలాంటి సందేశం లేదు. అయితే ఆమె చేసిన రెండు సినిమాలు కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. యూత్ హృదయాలపై ఆమె వేసిన గాఢమైన ముద్ర కారణంగా ఆ పరాజయాలు ఆమె కెరియర్ పై పెద్దగా ప్రభావం చూపలేదు. ఆమె కూడా లైట్ తీసుకుని తమిళంలో దుల్కర్ జోడీగా 'కాంత' .. తెలుగులో రామ్ సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమాలు చేస్తూ వెళ్లింది. 'కాంత'నవంబర్ 14వ తేదీన విడుదలవుతుంటే, 'ఆంధ్రా కింగ్ తాలూకా' 27వ తేదీన విడుదల కానుంది. 'కాంత' టైటిల్ తోనే ఆడియన్స్ లో ఆసక్తిని రేకెత్తించింది. అంతేకాదు 1950లలో నడిచే కథ కావడం వలన ఆడియన్స్ మరింత కుతూహలంతో ఉన్నారు. ఆ కాలం నాటి లుక్ తో భాగ్యశ్రీ కొత్తగా కనిపిస్తోంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, తన కెరియర్ కి హెల్ప్ అవుతుందని ఆమె భావిస్తోంది. ఇక రామ్ తో చేసిన 'ఆంధ్రా కింగ్ తాలూకా'లోను ఆమె పాత్ర డిఫరెంట్ గా అనిపిస్తోంది. చాలా తక్కువ గ్యాప్ లో ఒకదాని తరువాత ఒకటిగా విడుదలవుతున్న ఈ సినిమాలు, ఆమె కెరియర్ గ్రాఫ్ ను పెంచుతాయేమో చూడాలి.

# రష్మిక మందన్నకు మరో హిట్.. వంద కోట్ల క్లబ్ లో చేరిన బాలీవుడ్ మూవీ



పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్న మరో హిట్ సినిమాను తన ఖాతాలో వేసుకుంది. బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా నటించిన హారర్ కామెడీ చిత్రం 'థమ్మా' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. సెప్టెంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, 100 కోట్ల క్లబ్ లో చేరింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 9వ రోజు (అక్టోబర్ 29న) ఈ చిత్రం రూ. 3.25 కోట్లు వసూలు చేసింది. దీంతో సినిమా మొత్తం వసూళ్లు రూ. 104.60 కోట్లకు చేరాయి. రెండో బుధవారం హిందీలో ఈ చిత్రానికి 10.10% ఆక్యుపెన్సీ నమోదైంది. ఉదయం షోలకు 6.28% ఆక్యుపెన్సీ ఉండగా, రాత్రి షోలకు అత్యధికంగా 13.96% నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని దినేశ్ విజన్, అమర్ కౌశిక్ మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్పై నిర్మించారు. 'స్త్రీ', 'స్త్రీ 2', 'భేదియా', 'ముంజ్యా' చిత్రాల తర్వాత మ్యాడాక్ హారర్ కామెడీ యూనివర్స్లో వచ్చిన ఐదో సినిమా ఇది. ఇందులో అలోక్ గోయల్ అనే జర్నలిస్టు పాత్రలో ఆయుష్మాన్ ఖురానా నటించగా, రక్తపిశాచి (వాంపైర్) అయిన తాడక పాత్రలో రష్మిక మందన్న కనిపించింది. వీరిద్దరి మధ్య నడిచే విభిన్నమైన ప్రేమకథే ఈ సినిమా. ఈ చిత్రం తన కెరీర్లోని అతిపెద్ద కమర్షియల్ హిట్స్లో ఒకటిగా నిలవడంపై హీరో ఆయుష్మాన్ ఖురానా ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ సినిమా పిల్లలను బాగా ఆకట్టుకోవడం తనను ఎంతగానో సంతోషపరిచిందని ఆయన అన్నారు. "థమ్మాలో నాకు బాగా నచ్చిన విషయం ఏంటంటే, ఇది పిల్లలకు నచ్చడం. నా కెరీర్లో పిల్లలు ఇష్టపడిన మొదటి సినిమా ఇదే. ఈ సినిమాలోని స్పెషల్ ఎఫెక్ట్స్, కథనం పిల్లలకు అనుకూలంగా ఉంటాయి. నా పిల్లలకు కూడా ఈ సినిమా బాగా నచ్చింది" అని తెలిపారు. ఈ చిత్రంలో పరేశ్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఫైసల్ మాలిక్, గీతా అగర్వాల్ శర్మ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు.

# శ్రీనిధి శెట్టి దశ తిరిగినట్టే..!



వెండితెరపై బంగారు తీగ మాదిరిగా మెరిసిన కథానాయికలలో శ్రీనిధి శెట్టి ఒకరు. అలాగే చీరకట్టులో మరింత ఆకర్షణీయంగా అనిపించే నాయికలలో కూడా ఆమె పేరును చేర్చుకోవచ్చు. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడం .. స్టార్ డమ్ ను సంపాదించుకోవడం చాలా తక్కువ మంది కథానాయికల విషయంలో మాత్రమే జరుగుతూ ఉంటుంది. అలాంటి అరుదైన కథనాయికల జాబితాలో, 'కేజీఎఫ్' సినిమా ఆమెకి స్థానం దక్కేలా చేసింది. ఒక వైపున కన్నడలో తనకి నచ్చిన పాత్రల కోసం వెయిట్ చేస్తూనే, మరో వైపున ఆమె టాలీవుడ్ .. కోలీవుడ్ పై దృష్టి పెట్టింది. తెలుగులో 'హిట్ 3' .. 'తెలుసుకదా' సినిమాలు చేసిన శ్రీనిధి శెట్టి, ఇప్పుడు త్రివిక్రమ్ – వెంకటేశ్ కాంబినేషన్ లోని సినిమాలోను ఛాన్స్ కొట్టేసింది. త్రిష మొదలు చాలామంది సీనియర్ హీరోయిన్స్ పేర్లను పరిశీలించి చివరికి ఆమెను ఎంపిక చేశారు. ఆల్రెడీ ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైపోయింది. శ్రీనిధి శెట్టి మంచి పొడగరి. చీరకట్టులో ఆమె మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. తెరపై ఆమెను చూసినప్పుడే తెలుగులో వెంకటేశ్ జోడీగా ఆమె బాగా సెట్ అవుతుందని వెంకీ అభిమానులు భావించారు. అయితే ఆ ముచ్చట ఇంత త్వరగా తీరుతుందని ఎవరూ అనుకోలేదు. దర్శకుడిగా త్రివిక్రమ్ తొలిసారిగా వెంకటేశ్ తో చేస్తున్న ఈ సినిమాలో ఆమెకి ఛాన్స్ దొరకడం విశేషం. ఈ సినిమాతో తెలుగులో దశ తిరిగిపోవడం ఖాయమనే నమ్మకంతో ఫ్యాన్స్ ఉన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి ఈ సినిమా షూటింగులో శ్రీనిధి శెట్టి పాల్గొననుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com